ఆసరా బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ఆసరా సంస్థ అలుపెరుగని కృషి చేస్తుందని వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ 102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ అన్నారు. శుక్రవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆసరా సంస్థ ప్రచురించిన గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద ఆర్గనైజేషన్‌గా ఆసరా అవతరించిందని, దేశ వ్యాప్తంగా వినియోగదారులకు అవగాహన కల్పించడంలో ఆసరా సంస్థ ముందు వరసలో నిలిచిందన్నారు.. ఈ నెల ఆరవ తేదీన విజయవాడలో జాతీయ సెమినార్ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసరా సంస్థ ప్రతినిధులు డాక్టర్ గంజి ఆర్ ఎజ్రా, కెపి.సారధి, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరా ప్రసాద్, శాసపు జోగినాయుడు, గుడ్ల జగ్గారావు గేదెల లక్ష్మీ. సుగంధం సంజీవరావు డాక్టర్ బొడ్డేపల్లి ప్రసాదరావు, డి.కృష్ణారావు, తిరుపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధాలు మానుకోవాలి

వామపక్ష నాయకుల డిమాండ్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రభుత్వ నిర్బంధాన్ని ఎత్తివేయాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ కోరుతూ శుక్రవారం శుక్రవారం ఏఎస్పీ పి.శ్రీనివాసరావుకు వామపక్ష నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు వామపక్ష పార్టీ నాయకులు కోనారీ మోహన్ రావు, కొన్న శ్రీనివాసరావు లతో కూడిన బృందం వినతిపత్రం సమర్పించారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రదర్శనలో ధర్నాలకు అనుమతులు నిరాకరించడాన్ని నిరసిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రజల హక్కులు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కార్గో ఎయిర్పోర్ట్ రద్దు చేయాలని థర్మల్ పవర్ ప్లాంట్ రద్దు చేయాలని కోరుతూ ధర్నాలు చేయడానికి ప్రభుత్వం అనుమతులు నిరాకరించడానికి గుర్తు చేశారు. సభలు సమావేశాలు అనుమతులు నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమని వారన్నారు రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం సభలు సమావేశాలు జరిపిన హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.

స్క్రబ్ టైఫస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లాలోని ప్రజలందరూ స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణ, నివారణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖాధికారులు, జిల్లాలోని ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్లతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఐదు రోజులు పూర్తిగా జ్వరం తగ్గని వారు స్క్రబ్ టైఫస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. 'చిగ్గర్ మైట్' అనే కీటకం కుట్టడం ద్వారా ఈ ఇన్ఫెక్షన్ మనుషులకు సోకుతుందని వివరించారు. ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురికావాల్సిన అవసరం లేదని, వ్యాధి నిర్ధారణకు సరిపడా కిట్‌లను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. అయితే, ప్రభుత్వ నిబంధనలకు లోబడే ప్రైవేట్ ల్యాబ్‌లు పరీక్షల ధరలను నిర్ధారించాలని ఆదేశించారు. ఈ వ్యాధి ముఖ్యంగా పొదలు, గడ్డి, పొలాలు, అడవి ప్రాంతాల్లో ఉండే చిగ్గర్లు కుట్టడం వల్ల వస్తుందని, వ్యవసాయ పనులు చేసేవారు, పశువుల పాకల్లో తిరిగేవారికి ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, అధిక జ్వరం, తీవ్ర తలనొప్పి, శరీర బలహీనత, వాంతులు ఈ వ్యాధి లక్షణాలుగా ఉంటాయని, కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చ కూడా కనిపించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అనిత చెప్పారు. స్క్రబ్ టైఫస్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించారు. పొలాలు, పొదల్లో పనిచేసేటప్పుడు శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని, చేతులు, కాళ్లపై కీటకనాశక లోషన్ ఉపయోగించాలని సూచించారు. పశువుల పాకలు, ఇళ్ల చుట్టూ ఉన్న గడ్డి, కలుపు మొక్కలు తొలగించి పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా ఈ వ్యాధి రాకుండా నివారించవచ్చని తెలిపారు. స్క్రబ్ టైఫస్‌కు సమర్థవంతమైన చికిత్స ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జ్వరం, శరీర బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని పీహెచ్‌సీ లేదా ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులను సంప్రదించాలి. సొంతంగా మందులు కొనుగోలు చేయకుండా, వైద్యులు సూచించిన యాంటీ బయాటిక్స్‌ను సమయానికి తీసుకోవాలని కోరారు. ముందుగానే చికిత్స ప్రారంభిస్తే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ప్రజలు ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా స్క్రబ్ టైఫస్‌ను సులభంగా నివారించవచ్చని, చికిత్సతో పూర్తిగా నయం చేయవచ్చని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డిసిహెచ్ఎస్ కళ్యాణ్ బాబు, జిజిహెచ్ నుంచి పలు విభాగాధిపతులు, జిల్లాలోని పలువురు ల్యాబ్ టెక్నీషియన్లు హాజరయ్యారు.

క్రీడాకారులను ప్రోత్సహించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు

విశాలాంధ్ర - మందస : ఇటీవల మందస మండల స్థాయిలో జరిగిన గ్రిక్స్ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సొండిపూడి విద్యార్థులు కబడ్డీ విభాగంలో బాలురు మరియు బాలికలు ప్రథమ స్థానాలను కైవసం చేసుకుని విజేతలుగా నిలిచారు. వారిని ప్రోత్సహిస్తూ క్రీడలపై గల మక్కువతో విశ్రాంత ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు నగిరి.లక్ష్మీ నారాయణ 2000 రూపాయలు విలువ గల జామెట్రీ బాక్స్ లను మరియు పెన్ లను అందజేసారు. స్థానిక ఫిజికల్ డైరెక్టర్ ఎస్.విజయ్‌ని శాలువతో సత్కరించి తన క్రీడాభిమానాన్ని చాటుకున్నారు. ప్రధానోపాధ్యాయులు సుందర్ సాల్మన్ ఆయనకు పాఠశాల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీపీ దాసు పరామర్శ

విశాలాంధ్ర - సోంపేట : మండలంలో ఎర్రముక్కాం గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక విద్యావేత్త,వే టు సక్సెస్ సంస్థ వ్యవస్థాపకులు దామోదరరావు తండ్రి చిడిపల్లి జోగారావు ఇటీవల కాలంలో మరణించారు. విషయం తెలుసుకున్న సోంపేట మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన డాక్టర్ నిమ్మనా దాసు దామోదరరావు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. జోగారావు ఆత్మకి శ్రద్ధాంజలి ఘటించారు. ఎంపీపీ దాసు మాట్లాడుతూ జోగారావు మృదుస్వభావి గల వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు రాజకుమార్, సర్పంచ్ ప్రతినిధి కామేశ్వర రావు, ఎంపీటీసీ ప్రతినిధి కూర్మారావు, పాపారావు లోకేశ్వరరావు పాల్గొన్నారు.

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం రాజపురం సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ, ఆర్డీఎస్ఎస్ పనులు చేయు నిమిత్తం ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని బైరిపురం, వింధ్యగిరి విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు పలాస విద్యుత్తు శాఖ ఈఈ యజ్ఞేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, గృహ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నారా చంద్రబాబు నాయుడుకి హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన ఎమ్మెల్యే మామిడి

విశాలాంధ్ర - కొత్తూరు : పక్క నియోజకవర్గం భామిని మండలం మేఘ పేరెంట్స్ సమావేశనకు విచ్చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు మర్యాద పూర్వకంగా పాత పట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందారావు హెలిపాడ్ వద్ద స్వాగతం పలికారు.

ఎయిర్‌పోర్టు నిర్వాసిత రైతులకు రెండున్నర రెట్లు పరిహారం అందిస్తాం

ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఉద్దానం తీర ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న ఎయిర్‌పోర్టు అత్యధిక ఆధునికల ప్రపంచంలోనే 11వ ఎయిర్‌పోర్టు నిర్మాణం చేయనున్నట్లు ఎయిర్‌పోర్టు నిర్మాణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం వజ్రపుకొత్తూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో పలాస ఆర్డీవో జి.వెంకటేష్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిర్‌పోర్టు నిర్మాణంతో ప్రత్యేకంగా, పరోక్షంగా పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మొత్తం 1200 ఎకరాల వరకు స్థల సేకరణకు నిర్ణయించామని, అందులో ప్రభుత్వ భూమి 200 ఎకరాల వరకు ఉందన్నారు. అయితే ప్రభుత్వ భూమి ఆధీనంలో ఉన్న రైతులకు జిరాయితీ రైతులతో సమానంగా నష్ట పరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఏ ఒక్క గ్రామం తొలగించడం లేదన్నారు. అలాగే భూములు కోల్పోయిన రైతులకు మార్కెట్ ధర కన్నా రెండున్నర రేట్లు ఎక్కువ నష్ట పరిహారం అందిస్తామని, ల్యాండ్ పూలింగ్ పథకం ద్వారా విలువైన భూమి అందించనున్నట్లు తెలిపారు. అలాగే తోటల్లో ఉన్న చెట్లుకు, ఆవుల శాలలకు రెట్టింపు పరిహారం అందిస్తామన్నారు. రైతులు నష్టపోకుండా పరిహారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అందుకు రైతులు ఇంకా ఏమైనా డిమాండ్లు ఉండే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఉడాన్ పథకం ద్వారా ఎయిర్‌పోర్టు నిర్మాణం జరుగుతున్నందున రైతాంగానికి మరింత ప్రోత్సాహం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెలలో ఎయిర్‌పోర్టు నిర్మాణంలో భూములు కలిగి ఉన్న అన్ని గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహిస్తామని, అందుకు రైతులు సమావేశాలకు హాజరై తమ డిమాండ్లు ఉంటే అధికారుల ముందు వెల్లడిస్తే వారి అనుమానాలు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణంతో ఉద్దాన ప్రాంతంలో అభివృద్ధి చెందుతున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలన్నారు. సాంకేతికంగా ఎయిర్‌పోర్టులకు అనుకూలంగా ఉండడం వలనే మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో గల ఉద్దాన ప్రాంతంను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. పెద్ద ప్రాజెక్టు వచ్చినప్పుడు వాటికి మద్దతు ఇస్తే మరెన్ని ప్రాజెక్టులు వస్తాయని, అప్పుడు ఉపాధితో పాటు మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. దీనికి ప్రజలు సహకారం ఎంతో అవసరమన్నారు. కాగా వజ్రపుకొత్తూరు మండలం నుంచి మెట్టూరు పంచాయితీ నుంచి 150 ఎకరాలు, చీపురుపల్లి పంచాయితీ నుంచి 317 ఎకరాలు రైతుల నుంచి సేలకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో తహశీల్దార్ బి.వి.సీతారామయ్య పాల్గొన్నారు.

బావితర పౌరులకు 'శాంతిమంత్రం' ఆయుధం కావాలి

- లయన్స్ డా.పైడి సింధూర

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : బావితర పౌరులకు "శాంతిమంత్రం" ఆయుధం కావాలని లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు లయన్స్ డా.పైడి సింధూర అన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు గత మాసంలో నిర్వహించిన పీస్ పోస్టర్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా డా.పైడి సింధూర మాట్లాడుతూ శాంతి అనే ఆయుధంతో ఎలాంటి విజయాలనైనా సాధించవచ్చని మరోసారి విద్యార్థులు నిరూపించారని, పీస్ పోస్టర్ కంటెస్ట్ జిల్లా చైర్మన్ ఎం.ఎస్ఎన్.మూర్తి విద్యార్థులకు శాంతి మంత్రాన్ని ఆయుధంగా ఎలా వాడాలో తెలిపారన్నారు. శాంతం ఎక్కడ వుంటుందో అక్కడ సంతోషం, సంతృప్తి ఉంటాయన్నారు. గెలుపొందినవారిలో మొదటి స్థానం భాష్యం పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థి ఎల్.వినోద్, ద్వితీయ స్థానం రవీంద్ర భారతి పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థి ఎల్.జస్వంత్, తృతీయ స్థానం నారాయణ ఐఐటి ఏడో తరగతి విద్యార్థిని కే.ఇషా ఉన్నారని, కార్యదర్శి టెక్కం రామగోపాల్, ఉపాధ్యక్షులు బోగెల ఉమామహేశ్వర రావులు, ఉర్లం శివతేజ పట్నాయక్ లు తెలిపారు. అనంతరం లయన్స్ ఇంటర్నేషనల్ బహుమతులను, ప్రశంసాపత్రాలను, భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్, రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.తిణేష్, డిఐ రమేష్, నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ లతో కలసి అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ సీనియర్ సభ్యులు జీఎస్వి జ్యుయలర్స్ అధినేత ఊన్న కిరణ్ కుమార్, మార్కెటింగ్ చైర్పర్సన్ పొడుగు చరణ్, సభ్యులు చౌదరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే సర్వతోముఖభివృద్ధి సాధ్యం : పీఏసీఎస్ అధ్యక్షులు మోహనరావు

విశాలాంధ్ర - మెళియాపుట్టి : నేటి సమాజంలో విద్యతో దేన్నైనా సాధించవచ్చునని కోసమాల పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ ప్రైవేటు కళశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0 కార్యక్రమాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు. దీంట్లో భాగంగా మెళియాపుట్టి మండల కేంద్రంలోనున్న ఎస్‌డిఆర్ఆర్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాల, మండల పరిషత్ పాఠశాల, నలంద పబ్లిక్ స్కూల్, తోపాటు మండలంలో పాఠశాలల్లో ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ 3.0 సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యతోనే అధిక ప్రాధాన్యత లభిస్తుందని, కాలాన్ని సద్వినియోగం చేసుకొని ప్రణాళిక యుక్తంగా ముందుకు సాగాలని వక్తలు పలువురు విద్యార్థులకు సూచించారు. అలాగే మన పిల్లలు పాఠశాలలో ఏం చదువుతున్నారు తదితర వాటిపై తల్లిదండ్రులు వారిపై వ్యక్తిగత కేర్ తీసుకోని ప్రోత్సహించాలన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎస్ఓ రమ్య, సహాఉపాధ్యాయుల సూచనలు సలహాలతో విద్యార్థులు వినూత్నమైన వివిధ రకాల ప్రాజెక్టులను తయారుచేసి పాఠశాల ఆవరణలో మెగా పేరెంట్స్ ఈవెంట్ కార్యక్రమంలో వాటిని ప్రదర్శించటంతో అధికారులు ప్రజాప్రతినిధులు వాటిని చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సలాన్ మోహన్‌రావుతో పాటు తహసిల్దారు పాపారావు, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, మండల విద్యాశాఖ అధికారులు దేవేంద్రరావు, పద్మనాభం, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ చంద్రమౌళి, పాతపట్నం ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి దినకర్, ఎస్ కే కే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయానంద్, మాజీ మండల అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి, నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్. జైజైఎస్‌ప్రతాప్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ బోర్గాని చిన్నబాబు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు అధికారులు సిబ్బంది యువత మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు తల్లిదండ్రుల కన్న కలలు నెరవేర్చాలి..

విద్యార్థులకు సూచించిన కూటమి సీనియర్ నాయకులు మజ్జి రామమూర్తి

విశాలాంధ్ర - లావేరు : లావేరు మండలం గుమడాం పంచాయతీలో గుమడాం, నాగంపాలెం, వేణుగోపాలపురం, వాళ్ళేపేట స్కూల్‌లలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో ముఖ్య అతిథి గా స్థానిక ఎస్ఎంసి చైర్మన్‌లతో కలిసి కూటమి సీనియర్ నాయకులు మజ్జి రామమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్జి రామమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్యాభివృద్ధి కోసం నిధులు ఖర్చుపెడుతుందని విద్యార్థులు నడవడికను తల్లిదండ్రులు అనుక్షణం గమనించాలని, విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గ్రామస్తులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు, తల్లిందండ్రులకు స్వీట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్‌లు గంధవరపు పైడిరాజు, జగ్గురోతు నూకరాజు, కరిమజ్జి రామారావు, వాళ్లే గోవింద, సర్పంచ్ ప్రతినిధి ధర్మారావు, ఎంపీటీసీ తవిటినాయుడు, వాళ్లే కాసినాయుడు, మీసాల రామప్పదు, నాగం కనకరాజు, వాళ్లే రమణ, గొర్లె భువనేశ్, ఇజ్జురోతు బ్రహ్మ, తీటి శ్రీనివాస్, గొర్లె రామునాయుడు, మీసాల నాగరాజు, జగ్గురోతు దుర్గాప్రసాద్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మెగా పేరెంట్ సమావేశాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం లో దండుగపాలాపురం జిల్లా పరిషత్ హైస్కూల్, సంతబొమ్మాళి ఎంజేపీ పాఠశాల, నౌపడ, లక్ష్మీపురం, హనుమంతునాయుడుపేట పాఠశాలలలో మెగా టీచర్స్ పేరెంట్ మీటింగ్ 3- శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలను పూలదండలతోనూ మావిడాకులు తోరణాలతోని అలంకరించారు. నౌపడా జెడ్ పీ హెచ్ఎస్ పాఠశాల లో టీడీపీ సీనియర్ నాయకులు సుగ్గు శాంతి స్వరూప్ రెడ్డి క్రీడలు, పాఠశాల అభివృద్ధికి 20 వేల రూపాయలు హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.గంగన్న కార్యక్రమం గురించి వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమని సమాజాన్ని పాఠశాలకు రప్పించి పాఠశాలలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజానీకానికి తెలియజేయుట దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. బాల్యవివాహాలను నిరోధించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సూరిబాబు, ప్రిన్సిపాల్ నాగరాజు, ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య సేవలు వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే శిరీషా

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ప్రతి ఒక్కరు తమ యొక్క ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. శుక్రవారం పూండి జూనియర్ కళాశాలలో జరిగిన ఎన్ఎస్ఎస్ వారోత్సవాల కార్యక్రమంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు ఆట పాటల్లో కాకుండా చదువులో కూడా ప్రతిభ చూపాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షేత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, గోవింద పాపారావు, కర్ని రమణ, ప్రశాంతస్వామి, క్రిష్ణ, అఖిల్‌లు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో శుక్రవారం మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ 3.0 సమావేశంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది అని ఒకే రోజున 2 కోట్ల మందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రభుత్వం నిర్వహించడం విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు ఇలా అందరినీ ఒక చోటుకు ప్రభుత్వం తీసుకొస్తోందని అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది మూడో కార్యక్రమం అని తెలిపారు. తల్లిదండ్రులు ప్రభుత్వంతో అభిప్రాయాలను మరియు సూచనలను పంచుకోవడానికి కూడా వీలు కల్పిస్తూ రోజంతా జరిగే కార్యక్రమంలో పాఠశాల మౌలిక సదుపాయాలు, బోధనా నాణ్యత మరియు విద్యార్థుల సంక్షేమంపై చర్చలు ప్రధాన వేదికగా ఉంటాయని అన్నారు. ఈ చొరవ విద్యా సంస్కరణల పట్ల ప్రభుత్వ నిబద్ధతను బలోపేతం చేయడమే కాకుండా, పాఠశాల వ్యవస్థలో భాగస్వామ్య పాలనలో జాతీయ ప్రమాణాన్ని నిర్దేశిస్తుందని తెలిపారు. అదే విధంగా పాఠశాల లో ప్రతి ఒక్క తరగతి గదికి నేరుగా వెళ్లి విద్యార్థులు యొక్క లిప్ యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలిపారు. అదే విధంగా నేరుగా పిల్లల వద్ద నుంచి సమస్యలు తెలుసుకుని పిల్లలతో ముచ్చటించారు. పిల్లలు తయారుచేసినవి ఎగ్జిబిషన్లో తిలకించారు. మండలంలో వెదుళ్ల వలస, కోడూరు. ఈదులవలస తదితర హై స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, అడపా చంద్రశేఖర్ పోలాకి పిఎసిఎస్ చైర్మన్ బైరి భాస్కరరావు రావాడ కృష్ణా?రావు రావాడ గణపతిరావు పల్లి శంకర్, శిమ్మ లక్ష్మణరావు, కింజరాపు రామారావు, కాయ రవి, బగ్గు రవి కోల తిరుమల మరియు డిప్యూటీ తహశీల్దార్ ఎంపీడీవో రవికుమార్, వ్యవసాయ శాఖ ఏడి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు, సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సాధించడమే ధ్యేయం : ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : 2047 వికసిత్ భారత్ సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగాలని స్థానిక శాసనసభ్యుడు నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలం కొయ్యాం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో శుక్రవారం నిర్వహించిన మెగా పేరెంట్స్ డేలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఇది కేవలం సమావేశం కాదని, విద్యాభివృద్ధికి పండగ వలే నిర్వహిస్తున్నట్టు చెప్పారు. విద్యార్థులు తమ కలలు నిజం చేసుకునేలా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ చౌదరి అవినాష్, జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండల టీడీపీ అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ జీరు రామారావు, కూటమి నేతలు గాలి వెంకటరెడ్డి, బోర శ్రీ నివాసరావు, తహసీల్దార్ బి.గోపాల్. ఎంపీడీవో ఎస్. హరి హరరావు, ఎంఈవో కె.పున్నయ్య పాల్గొన్నారు.

మానవాళి మనుగడకు చెట్లు అవసరం

విశాలాంధ్ర - మందస : మానవాళి మనుగడకు చెట్లు ఎంతో అవసరమని సమాజంలో ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పెంచాలని మందస తహసిల్దార్ మిస్కా శ్రీకాంత్ అన్నారు. గురువారం మందస తహసిల్దార్ కార్యాలయం చుట్టూ పలు రకాల మొక్కలను ఆయన నాటారు. మొక్కలు సంరక్షణ కోసం చర్యలు చేపట్టేందుకు సిబ్బందికి సూచనలు చేశారు.

విద్యార్థుల భద్రతకు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యం

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - టెక్కలి : విద్యార్థుల భద్రతకు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. పిల్లల చదువు ఎలా సాగుతోంది? తరగతి గదిలో, పాఠశాలలో వారి నడవడిక ఎలా ఉంది ఇంట్లో ఎలా ఉంటున్నారు? వారి బంగారు భవిష్యత్తుకు ఏమి చేస్తే బాగుంటుందో చర్చించేందుకు మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ (పిటియం) సరైన వేదికగా నిలుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని శుక్రవారం టెక్కలి ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి మంత్రి ప్రధాన అతిథిగా హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రెండుసార్లు నిర్వహించిన పీటీఎంలు విజయ వంత మయ్యాయని, ఇప్పుడు మూడోసారి నిర్వహిస్తు న్నామని చెప్పారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా ప్రమాణాల పెంపుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పీటీఎం 3.0 నిర్వహించడం ఆనందదాయ కమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 11 సార్లు డీఎస్సీ నిర్వహించామని గుర్తుచేశారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు పోషక విలువలు, రుచి, శుచీ కలిగిన ఆహారం అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నిలిపేసిన ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించామన్నారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు, మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందించామని, సులభమైన భాషతో ఆకట్టుకునే బొమ్మలతో పుస్తకాలు అందించామని తెలిపారు.

పండుగ వాతావరణంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

పాఠశాల ప్రాంగణంలో గురువారం మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. తరగతుల వారీగా విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులను మంత్రి పరిశీలించారు. విద్యార్థులు, దాతలు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో, తల్లిదండ్రులతో మమేకమయ్యారు. పాఠశాలలో వసతులు, విద్యా ప్రమాణాలు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భద్రతకు తల్లిదండ్రుల బాధ్యత ఎంతో ముఖ్యమని చెప్పారు. పాఠశాలలకు వచ్చే విద్యార్థుల ప్రగతి నివేదికలను పరిశీలించి, వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. పిల్లల జీవిత లక్ష్యాలను గుర్తించి, ప్రోత్సహించారు. యాప్ ద్వారా విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక సదుపాయాలు

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు కేటాయించి మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందడానికి ప్రజా ప్రతినిధుల సిఫార్సు తీసుకురావాల్సిన పరిస్థితి వచ్చేలా పాఠశాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో విద్యార్థులకు భోజనం అందిస్తున్నట్లు, పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అవసరమైనవి అన్నీ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రాతినిధ్యం వహించిన టెక్కలి నియోజకవర్గ అభివృద్ధికి తాను పూర్తిగా కట్టుబడి ఉన్నానని, గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన అభివృద్ధి ఇప్పుడు వేగంగా ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సునాముది కాలువపై నిర్మించిన భవనాలు కూల్చివేత

విశాలాంధ్ర - మందస : మండలం మందస హరిపురం తారు రోడ్డు పక్కన సునాముది కాలువను ఆక్రమించి కాలువపై అక్రమంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను అధికార యంత్రాంగం శుక్రవారం జెసిబి సహాయంతో పూర్తిగా తొలగించారు. ఈ భవనాలను ఉమాగిరి గ్రామానికి చెందిన ఎస్ బాపూజీ నిర్మించినట్లు అధికారులు తెలిపారు. ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి లక్షలాది రూపాయలు ఆక్రమణదారులు పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. ఆక్రమణలు తొలగింపుతో కాలువ ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కే.రామకృష్ణ ఎస్సై కృష్ణ ప్రసాద్ ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసరావు ఆర్ అండ్ బిఏఈ విక్రమ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇందిర సర్వేయర్ బి.బాబురావు స్థానిక సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యతోనే.. బంగారు భవిష్యత్ : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుందని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులలో ఉన్న నైపుణ్యతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పెరెంట్స్ టీచర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, అభ్యాసన ఫలితాలే లక్ష్యంగా పాఠశాల విద్యలో నూతన సంస్కరణలు తీసుకు రాబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మెగా డిఎస్సి నిర్వహించి ఉపాధ్యాయుల నియామకం జరిపి ప్రతీ పాఠశాలలో సబ్జెక్ట్ వారిగా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్ అందించాలనే ఉద్దేశ్యంగా చిత్తశుద్ధితో విద్యాబోధన చేయాలన్నారు. అంతే కాకుండా విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యతను కూడా పెంపుచేయాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలసి పనిచేస్తే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉందన్నారు. అదే విదంగా పాఠశాలలో మౌళిక సదుపాయాలు కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాటశాల విద్యార్థి ఎమ్మెల్యే శిరీష చిత్రపటం వేసి బహుమతిగా అందించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తారకేశ్వరరావు పండా, ఎంఎసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు దవ్వాడ క్రిష్ణమూర్తి, టిడిపి మండల అధ్యక్షులు కుత్తుమ లక్ష్మణకుమార్, పిఎసిఎస్ చైర్మన్ వంకల కూర్మారావు, వడ్డీ యాదగిరి, పార్వతి, ఆనంద్, సుదర్శన్, మురళీక్రిష్ణ, సింహాచలం, తాహిసిల్దార్ టి. కళ్యాణ చక్రవర్తి, ఎంపిడిఓ కె.వసంత్ కుమార్, ఎంఇఓ సిహెచ్, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'మెగా పేరెంట్స్' కార్యక్రమం

విశాలాంధ్ర - ఎల్.ఎన్ పేట : నర్సు పేట గ్రామంలో మోడల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు మెగా పేరెంట్స్ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నందు జరుగుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలు విద్యార్థి - విద్యార్థినీల విద్యా నైపుణ్యం స్థాయిలుబీ మధ్యాహ్నం భోజనం కార్యక్రమంబీ పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి చర్చించిబీ తదుపరి అందరూ కలిసి సంతృప్తి ని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గా ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి ముఖ్య అతిథిలుగా ఎం.వి.డి.ఓ. శ్రీనివాసు రావు బీఎం.ఇ.ఓ.చంద్రమౌళి పాఠశాల కమిటీ చైర్మన్ భవానీ శంకర్ పాణిగ్రాహిబీ విద్యా కమిటీ సభ్యులు మరియు విద్యావేత్త ఓనామో పాణిగ్రాహిబీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతబీదివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడుబీలయన్స్ క్లబ్ సర్వీస్ చైర్పర్సన్బీ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శిబీ గురు దేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధిబీ సామాజిక వేత్తబీ సక్షం జిల్లా కన్వీనర్ లయన్.డా.ఎం.కె.మిశ్రోబీ ఎం.పి.టి.సి. శిమ్మ మోహన్ రావుబీ లక్ష్మీ నర్సు పేట సాయి రాం ట్రస్ట్ ఫౌండర్ ఉన్నత పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.షణ్ముఖరావు సి.ఆర్.పి.అచ్యుతరావుబీ గ్రామ పెద్దలు పి.నవర్రాజు వి.ఫకీరుబీ సామంతులు భద్రయ్యబీఇప్పిలి భద్రయ్య బీ కె. ఈశ్వర రావుబీసచివాలయం సిబ్బంది లక్ష్మీనారాయణబీ శ్రీనివాస్ రావుబీనీలిమబీరోజాబీ అంగన్వాడీ టీచర్లు ఆరుద్రబీ విజయ లక్ష్మిబీ సక్షం జిల్లా సభ్యులు తిరుపతి పాణిగ్రాహిబీ ఆశా కార్యకర్త కె.లక్ష్మి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల రోల్ ప్లే మరియు టి.ఎల్.ఎం. మరియు నో-బ్యాగు డే మెటీరియల్స్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా విద్యార్థి -విద్యార్థినీలుబీ తల్లిదండ్రులుబీ ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు కలిసి మధ్యాహ్నం భోజనం చేసారు. ఈ సందర్భంగా నిపుణ్ భారత్ మరియు బాల్య వివాహాలు నిరోధక సంబంధించి ప్రతిజ్ఞలు నిర్వహించారు.

ముగిసిన ఎస్ఎఫ్ఐ 44వ జిల్లా మహాసభలు

జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలుగా చందు, కగేష్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : స్థానిక శ్రీకాకుళం నగరంలో యుటిఎఫ్ జిల్లా కార్యాలయం లో ఎస్ఎఫ్ఐ 44 జిల్లా మహాసభలు విజయవంతంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.రామ్మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970లో ఏర్పడి మన జిల్లాలో 1980లో ప్రారంభమై నేటి వరకు కూడా విద్యార్థుల కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఎస్ ఎఫ్ ఐ జిల్లా మహాసభ డిమాండ్ చేసింది. ఎన్ఈపీ రద్దు చేసే వరకు పోరాడుతామని తీర్మానించింది. రాష్ట్రంలోను, జిల్లాలో మూసేసిన పాఠశాలలను తెరిపించాలని, సంక్షేమ వసతిగృహాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని తీర్మానం చేశారు. విద్యా సంస్థలకు వెళ్లేందుకు విద్యార్థి సంఘాలపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని, విద్యార్థినుల వసతి గృహాల్లో సానిటరీ సరఫరా చేయాలని, అర్హులైన విద్యార్థులందరికి తల్లికి వందనం ఇవ్వాలన్నారు.ప్రతి మండల కేంద్రాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు నిర్మించాలని, పొందూరు, పలాస డిగ్రీ కాలేజీలకు సొంత భవనాలు కల్పించాలన్నారు. శ్రీకాకుళం సెంటర్లో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మెన్స్ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న 6,400 కోట్లు విడుదల చేయాలని విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలను ప్రవేశాలు లేకుండా చేసిన జీవోను రద్దు చేయాలని, జీవో నెంబర్ 77 రద్దు చేయాలని రాష్ట్రంలో అనుమతులు లేకుండా నడుపుతున్న స్కూల్స్ కాలేజీలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా డి.చందు, పి.కగేష్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ గా దివ్య, కార్యవర్గంగా చిన్న దుర్గాప్రసాద్, జై రాము ఎన్నికయ్యారు. 14 మందితో గల నూతన కమిటీని మహాసభ ఎన్నుకున్నారు.

జూనియర్ కళాశాలకు రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రముఖ వైద్యులు, పూర్వపు విధ్యార్థి, డా.బలగ మురళీ రూ.50వేలు విరాళం అందచేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ మీటింగ్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, మరపట్ల పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, డా.బలగ మురళీ మాట్లాడుతూ కళాశాలకు అవసరమైన కొన్ని వసతుల కల్పన కోసం విరాళం ప్రకటించానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర - పలాస : చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కృష్ణ, పేర్కొన్నారు. టెక్కలిపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు ఎ. రవి కుమార్ అధ్యక్షతన జరిగిన పేరెంట్స్ డే సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని ఆకళింపు చేసుకున్ననాడే పరీక్షల్లో మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో సర్పంచి ప్రతినిధి కృష్ణారావు, సచివాలయం కార్యదర్శి రవి, ఉపాధ్యాయుడు ఆర్. కైలాసరావు, టీడీపీ నేత అధికారి చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ జామి రామారావు తదితరులు మాట్లాడారు. ఈ స్కూల్‌లో చదివి పదో తరగతి పరీక్షల్లో 550 పైబడి మార్కులు సాధించిన ఎం.త్రోషిణి, తోరణి, డి.నిరోషలకు నగదు బహుమతులను ఎంపీపీ ప్రతినిధి అందజేశారు. పాఠశాల ప్రగతి, అవసరాలపై ప్రధానోపాధ్యాయులు ఉంగ సాయి కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మీరు శర్వాణిని దూరం చేస్తే మేము ఉన్నత శిఖరాలకు చేర్చగలం

విశాలాంధ్ర - కొటబొమ్మాళి : విద్యార్థుల చేతుల్లో శార్వాణి లేకుండా తల్లిదండ్రులు చర్యలు చేపడితే వారి బంగారు భవిష్యత్తు తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు మేం చేర్చగలం అని స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. అప్పన్న అన్నారు. శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థులను నాశనం చేస్తున్నది ఒక్క సెలోన్ ఏనని ఆయన స్పష్టం చేశారు. సెలోన్ వినియోగం మా కళాశాలలో నిషేధించామని, విద్యార్థులు కళాశాలకు రాగానే ఫోన్ లను స్వాధీనం చేసుకొని లాకర్లో వేస్తున్నామని, మళ్లీ ఇంటికి వెళ్ళినప్పుడే వాటిని వారికి అందజేస్తున్నామని తెలిపారు. అయితే మీ పిల్లలు ఇంటికి రాగానే వారికి సెలోన్లను దూరం పెట్టి ఒక గంట కాలం వారి చేత మీరు చదివించే కార్యక్రమం చేపట్టాలని, ఈరోజు కా రోజు కళాశాలలో ఏం చెప్పారు, మీరు ఏం తిన్నారు అనేటువంటి విషయాలను అడిగి తెలుసు కుంటూ ఉండాలని అప్పుడే మీకు పిల్లలపై బాధ్యత ఉన్నట్లు వారు గుర్తిస్తారని తెలిపారు. కొంతమంది విద్యార్థులు వారి సెల్ ఫోన్లలో గల మా ఉపాధ్యాయ సిబ్బంది నెంబర్లను బ్లాక్లిస్టులో పెట్టి నటువంటి దుస్థితికి చేరుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని, మీరు ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ఇక్కడి నుంచే పునాదులు వేయాలని తెలిపారు. విద్యా సంస్థల అభివృద్ధికి మా వంటి వారి తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని ఇక్కడి రాష్ట్ర మంత్రి నుంచి ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి వరకు అభివృద్ధి చేసే వ్యక్తులు ఉండటం మన అందరి అదృష్టమని, అందుకోసం వారిని వినియోగించుకునే సమయం ఇదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు దేశం మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు కోరాడ గోవిందరావు మాజీ సర్పంచ్ దేవాది సింహాద్రమ్మ అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కరించారు. అలాగే గ్రామంలో గల బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ మెగా తల్లిదండ్రుల టీచర్ల సమావేశం ఘనంగా నిర్వహించారు.

పిల్లల విద్యలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం : లోతుగెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : తమ పిల్లలు విద్యా లో తల్లితండ్రులు పాత్ర అత్యంత కీలకం అని.. కొత్తూరు వైస్ ఎంపీపీ లోతు గెడ్డతులసి వరప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం మేఘా పేరెంట్స్ డే సందర్భంగా ముఖ్య అతిధి గా స్థానిక ప్రభుత్వ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. ఈ మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ మన విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఎంతో ముఖ్యమైన ది అన్నారు . పిల్లల విద్యను పాఠశాల, ఒక టీచర్ మాత్రమే కాకుండా తల్లిదండ్రులు, టీచర్లు, సమాజం కలిసి విద్యార్థుల ను మంచి భావి భారత పౌరులు గా తీర్చిదిద్దాలి. అని అన్నారు ఈ భావంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వం అంతటా విద్యా సంస్కరణలను ప్రాధాన్యతగా తీసుకుని పనిచేస్తున్నారని అన్నారు.పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర?యం బయట ఉన్న చిన్నారులు తిరిగి పాఠశాలకు రావాలి, మంచి విద్య పొందాలి అనే లక్ష్యంతోనే. పిల్లల కోసం మెరుగైన క్లాస్‌రూమ్స్, డిజిటల్ లెర్నింగ్, స్టూడెంట్ మానిటరింగ్, టీచర్ ట్రైనింగ్ మొదలనవన్నీ ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తోంది అని అన్నారు. కూటమి ప్రభుత్వం 'విద్యలో నాణ్యత-విద్యార్థికి భవిష్యత్తు' అనే ధృక్పథంతో ముందుకు సాగుతోందని అన్నారు. పిల్లల విద్యలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. టీచర్లతో నిరంతర సంబంధం కొనసాగించడం, వారి అభ్యాసాన్ని గమనించడం, ప్రోత్సహించడం మరియు ఇవి పిల్లవాడి జీవన ప్రయాణాన్ని మార్చగలవు. ఈ రోజు మీ అందరి హాజరు దీనికి నిదర్శనం లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్‌రావు అన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు ఏ.గోవిందారావు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు వితరణ

విశాలాంధ్ర - సోంపేట : మండలం బారువ గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, బారువా గ్రామానికి చెందిన మద్దు కుమార్ కళాశాల విద్యార్థులకు 200 చొప్పున భోజనం ప్లేట్లు, గ్లాసులు వితరణగా అందజేశారు. కుమార్ సతీమణి మద్దు పార్వతి కళాశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరై ఆమె చేతుల మీదుగా విద్యార్థులకు వస్తువులను అందించడం పట్ల కళాశాల యాజమాన్యం అలాగే విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

వైకుంఠరావుకు ఘన సన్మానం

విశాలాంధ్ర - కొత్తూరు : పూర్వ విద్యార్థి .నెయ్యాగాపుల వైకుంఠరావు పాఠశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యం కోసం లక్ష రూపాయలు వెచ్చించి సైకిల్ షెడ్ నిర్మించి ఇవ్వడం తను చదివిన హైస్కూల్ పట్ల ఆయనకున్న గౌరవం అని కడుం జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్ల తిరుమల రావు అన్నారు. పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించగా అందులో భాగంగా సైకిల్ షెడ్ నిర్మాణ దాత నెయిగాపుల ఆత్మీయ సత్కారాలు చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.రామారావు, ఎంపిటిసి వి.గోవిందరావు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బి.రమేష్, మాజీ సర్పంచ్ వి.ధర్మారావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామ పౌరులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృత్తికను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ

విశాలాంధ్ర - నరసన్నపేట : ప్రకృతి సహజ సంపదైన మృత్తికను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.వి.లత అన్నారు. శుక్రవారం కళాశాలలో మృత్తిక దినోత్సవాన్ని ప్రిన్సిపాల్, లత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ నాగరికత ఎంతో పురాతనమైనదని, మృత్తిక ఏర్పాటు కూడా అత్యంత పురాతనమైనదని, అది తయారయ్యేందుకు కొన్ని లక్షల సంవత్సరాలు పడుతుందని తెలిపారు. మృత్తికను మానవుడు దుర్వినియోగ పరచకుండా రక్షించుకోవాలని, అడవులు, చెట్లు పెంపకం, నీటివాలు ప్రాంతాల్లో వ్యవసాయం సాగు చేయటం ద్వారా క్రమ క్షయాన్ని నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విధ్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విధ్యార్థులు ఓటింగ్‌లో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, 'బగ్గు'కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్యకర్తలు

విశాలాంధ్ర - నరసన్నపేట : నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తికి శుక్రవారం నరసన్నపేట మండల, పట్టణానికి చెందిన కార్యకర్తలు ముందస్తుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే, బగ్గు రమణ మూర్తి, ఆయన సతీమణి, బగ్గు సుగుణమ్మ దంపతులచే కేక్ కట్ చేయించి, రమణమూర్తి దంప తులకు శాలువతో సన్మానం చేసి, హృదయ పూర్వకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, ఆడపా చంద్రశేఖర్, క్లస్టర్ ఇంఛార్జ్, రావాడ కృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షులు, కింజరాపు రామారావు, సత్యవరం నీటి సంఘం అధ్యక్షులు, శిమ్మ చంద్రశేఖర్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, రావాడ గణపతిరావు, సభ్యులు, బగ్గు రవికుమార్, కోల తిరుమలరావు పాల్గొన్నారు.

ఉజ్వలమైన భవిష్యత్తును విద్యార్థులు అందిపుచ్చుకోవాలి

విశాలాంధ్ర - సరుబుజ్జిలి : విద్యార్థులు చదువుతోపాటు మంచి బుద్ధులు, అలవాట్లను కలిగి ఉజ్వలమైన భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పైడి పద్మావతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, ఇంటర్మీడియట్ విద్య ఉన్నతాధికారుల సూచనల మేరకు శుక్రవారం సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ 3.0 సమావేశం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశ ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్ పైడి పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పేరెంట్ టీచర్స్ మీటింగ్ చాలా గొప్ప ఆలోచనగా అభివరి?ంచారు. పేరెంట్, టీచర్, స్టూడెంట్ ల కలయికతో వారివారి పిల్లల లోటుపాట్లు, చదువుల తీరుతెన్నులు, వారి సత్ ప్రవర్తన తదితర విషయాలను నేరుగా పేరెంట్స్ కే తెలియజేయడం జరుగుతుందన్నారు. మండల జెడ్పీటీసీ సభ్యులు ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. టాపర్‌గా నిలిచిన విద్యార్థికి రూ. 5వేలు నగదు బహుమతిని అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ప్రసం గించారు. విద్యార్థులు ప్రొగ్రెస్ కార్డులను పేరెంట్స్ కు చూపించి వారి మార్కులు, స్థితిగతులను లెక్చరర్లు వివరించారు. పేరెంట్స్‌తో కలిసి విద్యార్థులు పంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ ఇల్లాకల ప్రభాకర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, దవల సింహాచలం, రమేష్ సాహు, యూడీసీ రమేష్, వినోద్ రాజ్, శ్రీనివాసరావు, గోవిందరావు, విజయ్ కుమార్, విజయ, గౌతమవీణ, తారాచంద్, ప్రసాదరావు, ఉపేంద్ర, దుర్గా ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాళింగ ఆవిర్భావ దినోత్సవం

కాళింగ సంక్షేమ సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన 'ఉప్పాడ'

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం రాత్రి కాళింగ సంక్షేమ సంఘం 3వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా శ్రీకాకుళం దివంగత ఎం.పి, బొడ్డేపల్లి రాజగోపాలరావు చిత్రపటానికి కాళింగ సంక్షేమ సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయటంలో నరసన్నపేట కాళింగ సంక్షేమ సేవా సంఘం రాష్ట్రంలో ప్రధమ స్థానంలో ఉందన్నారు. అనంతరం నిర్వహించిన నూతన కార్యవర్గం ఎన్నికల్లో ఉప్పాడ పూర్ణారావు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సహాధ్యక్షులుగా, సింగూరు శ్రీనివాసరావు, కార్యదర్శిగా, చింతాడ ధర్మారావు, సహాయ కార్యదర్శిగా, దానేటి గిరిధరరావు, సంపతిరావు శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. అలాగే కోశాధికారిగా, సువ్వారి మురళీధరరావు, ఆడిట్ కమిటీ సభ్యులుగా, గురుగుబెల్లి గోపాలరావు, మొదలవలస అప్పలనాయుడు, సీపాన త్రినాధరావు, నూక బాలకృష్ణ, దుప్పట్ల మురళీ, సీపాన కృష్ణారావు, హనుమంతు ఆనందరావు, మొదలవలస రాము, కూన వేణుగోపాలరావు తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, డా.బలగ మురళీ, మార్పు విజయ్‌కుమార్, సనపల సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రగతి పరీక్షించేందుకే పేరెంట్ మీటింగ్

విశాలాంధ్ర - నరసన్నపేట : విధ్యార్థుల ప్రగతి పరీక్షించేందుకే పేరెంట్ మీటింగ్ ఏర్పాటు చేయటం జరిగిందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు అన్నారు. శుక్రవారం స్థానిక పి.ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎం.ఈ.ఓ-1,2, ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు మాట్లాడుతూ విధ్యార్థులకు, తల్లి తండ్రులకు మధ్య సంబంధాలు మెరుగుపరిచేందుకు మెగా పేరెంట్ మీటింగ్‌లు ఉపయోగపడుతాయని తెలిపారు. అలాగే మండలంలోని సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, రావులవలస మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో, దూకులపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మెగా పేరెంట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, మాజీ సర్పంచ్, గొద్దు చిట్టిబాబు, విద్య కమిటీ ఛైర్మన్, వెలమల కామేష్, ఉపాధ్యాయులు, ఎస్.సాయిశ్రీనివాస్‌శర్మ, దంత లక్ష్మణరావు, టి.ఉపేంద్ర, బి.రాజేంద్రనాయుడు, టి.గణేశ్వరరావు, సత్యవరం జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల, మావుడూరు జగదీష్‌శర్మ, శంఖు శివలింగం, కాళిదాస్, గౌరు నాయుడు, జగదీష్, ఉపాధ్యాయులు, బి.కేశవరావు, రావులవలస మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బమ్మిడి శ్రీరామమూర్తి, ఉపాధ్యాయులు, ఎం.లక్ష్మీనారాయణ, కె.పావని, ఎం.రాంబాబు, ఎస్ఎంసి చైర్మన్, చంద్రభూషణ్, దూకులపాడు పంచాయితీ సర్పంచ్, అల్లు అసిరినాయుడు, విద్యా కమిటీ ఛైర్మన్, వెలమల విశ్వనాధం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కె.వి.రమణయ్య, గ్రామస్థులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - ఆముదాలవలస : విద్యార్థులు గురువులు బోధనలు తో విజ్ఞానాన్ని సంపాదించి విజ్ఞానాన్ని సంపాదించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టిడిపి కార్యాలయ కార్యదర్శి మొదలవలస రమేష్ అన్నారు. మెగా పేరెంట్స్ డే సందర్భంగా ఆముదాలవలస గేటు, గర్ల్స్ హైస్కూల్, మెట్టక్కివలస పాఠశాలలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిం చిందని అన్నారు. విద్యతోపాటు నైపుణ్యాల పెంపు నకు ఉపాధ్యాయుల కృషి చేయాలని పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్ సమావేశాల్లో పలువురు వక్తులు అన్నారు. విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాల ద్వా రా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలు అధిరోహించా లని కోరారు. కత్యాచార్యుల పేట, హనుమంతపురం పాఠశాలల్లో సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆముదాలవలస పట్టణం, మండలంలోని మొత్తం 99 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యా ర్థుల తల్లిదండ్రులకు భోజన సౌకర్యాన్ని కల్పించారు. కొన్నిచోట్ల భోజనాలు సరిపడలేదు, మరి కొన్నిచోట్ల మిగిలిపోయాయి. స్పష్టమైన ప్రణాళిక పూల ద్వారా భోజనం సరఫరా నిర్వాహకులకు సమాచార లోపమే కారణంగా తెలుస్తుంది. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే నిర్మాణరంగం అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - ఆముదాలవలస : పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి బిల్డింగ్ మెటీరియల్ దుకాణాన్ని వైఎస్ ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ శుక్రవారం ఉదయం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణరంగం అభివృద్ధి చెందడం ద్వారా లక్షలాది మందికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. ఈ రంగం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే హార్డ్వేర్ దుకాణాలు యజమానులు అందుబాటు ధరలకు నిర్మాణ రంగ సామగ్రిని అందుబాటులోకి తేవడం ద్వారా పరోక్షంగా దీని అభివృద్ధికి సహక రించాలని ఆకాంక్షించారు. తద్వారా లక్షల మంది ఉపాధికి ఈ తోలికంగా సాయం చేసిన వారు అవు తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొడ్డేపల్లి అజంత కుమారి, దుంపల శ్యామలరావు, పొన్నడ చిన్నారావుతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు బొడ్డే పల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల రాజీ కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట సర్కిల్ పరిధిలో సోంపేట కంచిలి బారువ మందస పోలీస్ స్టేషన్లో అధిక సంఖ్యలో కేసులను ఈనెల 13న జరగనున్న జాతీయ లోకదాలత్ ద్వారా రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, జిల్లా ఆరవ అదనపు న్యాయమూర్తి కోదూరు కిషోర్ బాబు పేర్కొన్నారు. కోర్టు ప్రాంగణంలో శుక్రవారం పోలీస్ అధికారులతో సమావేశమై కేసుల రాజీ గూర్చి చర్చించారు. స్టేషన్ వారీగా ఎన్నెన్ని కేసులు రాజీ చేయగలరని అడిగి తెలుసుకున్నారు. కక్షిదరులతో మాట్లాడి కేసులు కొనసాగడం వలన అన్ని విధాలుగా తీవ్ర నష్టాలు తప్ప ప్రయోజనాలు ఉండవని రాజీమార్గం ద్వారా తొందరగా కేసులు రాజీ చేసుకోవడం ఉత్తమమని చెబుతూ వారిని రాజీ కోసం అంగీకరింపజేయాలని న్యాయమూర్తి సూచించారు. అలాగే పలువురు న్యాయవాదులతోనూ సమావేశమై లోకదాలపై చర్చించారు.

విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రుల భరోసా

ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థుల భవిష్యత్తుకు తల్లిదండ్రులు భరోసా కల్పించాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం సిలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ 3. లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్, తహసిల్దార్ బెహరా. మురళీమోహనరావు, ఎంపీడీవో ఎల్. త్రినాథ్,

ఎంఈఓ ధనుంజయ మజ్జి, కృష్ణా, రౌల్లో, భీమా రౌల్లో, సర్వేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు సహకరించాలి

మెగా పేరెంట్స్ మీటింగ్ 3.0లో వక్తలు

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని ప్రిన్సిపాల్ కే. సింహాచలం నాయుడు అన్నారు. ఈ మేరకు శుక్రవారం కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం 3.0 ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, పూర్వ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బల్లెడ కృషా?రావు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఎన్.లక్ష్మణరావు, ఉషోదయ యువజన సంఘం నాయకులు వజ్జ రంగారావు, బెంధాళం చక్రధర్,బెంధాళం సురేష్,గార గిరి,ప్రగడ మణి, అధ్యాపకులు పి.హరి,జీ. విషు?మూర్తి,డి.అనసూయ, బి.శ్రీనుబాబు,కే.కరుణశ్రీ,డి. రమేష్,ఎల్.ఆనంద్,బి. అంజన,జనార్ధన్ రావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్యాలపేటలో....

విద్యతోనే వికసిత్ భారత సాధ్యమవుతుందని ఆర్థిక సామాజిక మార్పులు సంభవిస్తాయని హెచ్ఎం చిత్రి ఈశ్వరరావు అన్నారు.ఈ మేరకు శుక్రవారం తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం 3.0 కార్యక్రమం చేపట్టారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి ప్రణాళిక బద్ధంగా చదవడానికి విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రేరణ అవసరమని ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థుల కోసం 100

రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నదని విద్యార్థులు దాన్ని అవగాహన చేసుకుని ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెరాలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో పంపిణీ చేశారు. టిఎల్ఎం ప్రదర్శన, తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సమ్మేటివ్ వన్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు నాగేశ్వర రావు,కృష?,అప్పలరాజు, సింహాచలం,నాగమణి,మొర్రి గోవి,సంతోషి కుమారి, యోహాన్,ఎంపిటిసి తడక సావిత్రి,తల్లిదండ్రుల కమిటీ చైర్పర్సన్ చిరంజీవమ్మ,రెయ్యి లోకనాథం,గ్రామ పెద్దలు పండి సత్యనారాయణ,పాతిన వెంకట్రావు,రెయ్యి సీతయ్య, జల్లు రవి, ఆరంగి వెంకట్రావు, రెయ్యి శ్రీనుపాల్గొన్నారు.

బి.జి.పుట్టుగలో...

కవిటి మండలం బి.గొణపపుట్టుగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ,తల్లిదండ్రుల మెగా పేరెంట్స్ మీటింగ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని హెచ్ఎం వీరభద్రరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బద్రి ప్రకాష్, ఎంపీటీసీ ప్రియా కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ సమల్లా సర్వేశ్వరరావు,బెందాళం కృష్ణావు,ఎస్ఎంసి చైర్మన్ జోగారావు, బొద్ద కృష్ణ మూర్తి, రాంబాబు, అశోక్,రామారావు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కే కొత్తూరులో...

కవిటి మండలం కే కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశం 3.0 పాఠశాల హెచ్ఎం అధ్యక్షుడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బెందాళం. తిరుమల కుమార్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో తన సొంత నిధులతో ఒక విద్య వాలంటీర్ని పాఠశాలకు నియమిస్తానని తెలిపారు. రానున్న డీఎస్సీలో నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తో మాట్లాడి నూతన ఉపాధ్యాయుని నియమిస్తానని తెలిపారు. ఈ సందరరేగా విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కవిటి పంచాయతీ వార్డ్ మెంబర్, తెదేపా ఉప అధ్యక్షులు ఎస్. సత్యనారాయణ,వకీలు రాంబాబు,ఎస్.శివ, కె. మాధవరావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

డాక్టర్ సెల్ అధ్యక్షుని పరామర్శించిన కెళ్ళి గోవింద్

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం బృందావనం గ్రామానికి చెందిన టెక్కలి నియోజకవర్గ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు గేదెల చంద్రరావును వైయస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ, ఉమిలాడ పంచాయతీ సర్పంచ్, సంతబొమ్మాళి మండలం మాజీ పీఏసీఎస్ చైర్మన్ కెళ్లి జగన్నాయుకులు (గోవిందరావు) శుక్రవారం పరామర్శించారు. ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైన చంద్రరావు కోలుకొని ప్రస్తుతం ఇంటి వద్ద ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న జగన్నాయుకులు అతనిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో ఆయన తోపాటు సంతబొమ్మాళి మండలం ఎంపీపీ మేరుగు రాజేశ్వరిఅప్పారావు, డీజీపురం సర్పంచ్ ప్రతినిధి మార్పు నాగభూషణ, కోటపాడు సర్పంచ్ కోత ఇందిరమ్మ, పవ్వు జగ్గారావు, కూరాకుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4.50లక్షలతో మోడల్ స్కూల్‌కు మంచినీటి సౌకర్యం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : పురుషోత్తం మోడల్ స్కూల్ విద్యార్థులకు పూర్తి స్థాయిలో మంచినీటిని అందించేందుకు అవసరమైన ప్రాజెక్టును పట్టణానికి చెందిన వ్యాపారవేత్త రిత్విక గోల్డ్ యజమాని పైడిశెట్టి ధినేష్ సొంత నిధులతో అందించారు. 4.50లక్షలతో ఏర్పాటు చేయించిన ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు విద్యార్థులకు అవసరమైన నీటిని మున్సిపాలిటీ ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నా పూర్తి స్థాయిలో అందివ్వడానికి తన తండ్రి పైడిశెట్టి రవికుమార్ జ్ఞాపకార్థం, నీటి ప్రాజెక్టును దినేష్ ఏర్పాటు చేయించడం అభినందనీయమని అన్నారు. పాఠశాల సమీపంలో నీటి నిల్వలు తక్కువగా ఉండటంతో కొంత దూరంలో బోర్ ఏర్పాటు చేసి అక్కడి నుండి పాఠశాలకు నీటిని తరలించే ఏర్పాట్లు చేసారు. ప్రిన్సిపాల్ డి. వైకుంతరావు సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్. వెంకట్రావు, ఎం.ఈ.ఓ కె. అప్పారావు, పైడిశెట్టి పూర్ణిమ, బద్రినారాయణ సుబుద్ధి, పైడిశెట్టి స్నిగ్ధా, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ తిప్పన దుర్యోధన, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తవిటయ్య, ఎన్. కోటి, ఆశి లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ మెరుగునకు కృషి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : విద్యా విధానంలో సమూల మార్పులతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తగిన రీతిలో ఉపయోగించడం ద్వారా విద్యా వ్యవస్థను మెరుగ్గు పర్చే ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. బుధవారం ధర్మపురం జెడ్పీ పాఠశాల మెగా పేరెంట్స్ మీట్‌కు ముఖ్య అతిథిగా ఆయన హాజరైయ్యారు. నియోజకవర్గంలో గడిచిన 18 నెలల్లో వివిధ ప్రభుత్వ పాఠశాలలను అభివృది పర్చామని చెప్పారు. అనంతరం ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన బంగారు వర్తకులు పైడిశెట్టి దినేష్ కుమార్ తన తండ్రి రవికుమార్ జ్ఞాపకార్థం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను తహశిల్దార్ ఎన్. వెంకట్రావు, ఎం.ఈ.ఓలు అప్పారావు, విశ్వనాథం, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండా శంకర్ , యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్పీపి దక్కుత డిల్లీరావు, కామేష్, రాజేంద్రప్రసాద్, సారది, దుర్యోదన, హేమరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో అభ్యసించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : జీవితంలో చదువు చాలా ముఖ్యమైందని మండల పరిషత్ అధ్యక్షురాలు బోర పుష్ప అన్నారు. బుధవారం టి. బరంపురం పంచాయితీ పరిధి కె. శాసనం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గోపాలరావు అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు విద్యార్థులు క్రమశిక్షణాయుతంగా విద్యను అభ్యసించడం ద్వారా రాణించగలరని, సమాజంలో గుర్తింపు లభిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవించడం ప్రధానమని, ప్రతీ సబ్జెక్టులో శ్రద్ధ వహించడంతో పాటు సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని కోరారు. పి.ఏ.సి.ఎస్ అధ్యక్షుడు పెదిని బాబ్జి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో తగిన మార్పులు చేయడం ద్వారా మెరుగైన విద్యను అందించేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి జరుగుతుందని అన్నారు. చిన్నతనం నుండి ఇష్టమైన పాఠ్యాంశాలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించి, కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని కోరారు. అనంతరం పలువురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ క్రీడాకారిణికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి స్థానిక ఎలియన్స్ క్లబ్ స్పాన్సర్ బత్తుల వెంకటరమణ ఆర్థిక సహాయాన్ని అందించారు. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల ఇంటర్ సెకండియర్ విద్యార్థిని గుమ్మడి శైలజ గత నెల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 స్కూల్ ఫెడరేషన్ పోటీల్లో సత్తాచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ నెల 12 నుండి 17 వరకు డిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయాన్ని తెలుసుకున్న ఎలియన్స్ క్లబ్ ప్రతినిధులు విషయాన్ని వెంకటరమణకు చెప్పారు. దాంతో క్రీడాకారిణిని ప్రోత్సాహించేందుకు 5వేల రూపాయలతో పాటు స్విమ్ సూట్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష సమక్షంలో సురంగిరాజా మైదానంలో విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జి.ఉమాశంకర్, వెంకట్రావు, ఎల్. నరసింహమూర్తి, యోగి, కె.నరసింహమూర్తి, సి.హెచ్. వెంకటరమణ, బాల, కామరాజు, దక్కత గోపి తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా మందస మోడల్ పోలీస్ స్టేషన్

విశాలాంధ్ర - మందస : మందసలో మోడల్ పోలీస్ స్టేషన్ కోసం నిర్మించిన భవనాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన ఈ మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభోత్సవం కోసం ఎదురు చూస్తున్నాయి. భవన నిర్మాణం పూర్తి అయ్యి సుమారు రెండు సంవత్సరాల కాలం అవుతున్న ఇంతవరకు ప్రారంభోత్సవం జరగకపోవడం పట్ల చర్చనీయాంశమైంది గత వైసిపి ప్రభుత్వం పాలనలో ఇక్కడ మోడల్ పోలీస్ స్టేషన్ కోసం నిధులు మంజూరు అయ్యాయి. భవనాలు నిర్మాణం పనులు కూడా పూర్తయ్యాయి.ఈ మోడల్ పోలీస్ భవనాలు ఎందుకు ప్రారంభించకుండా గాలికి వదిలేసారో అంతు పట్టడం లేదు. ప్రజలకు రక్షణ కల్పించవలసిన మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాలు ప్రారంభోత్సవం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.ఈ మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాలు ప్రారంభోత్సవానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకు చొరవ చూపడం లేదోనని ప్రజలు అంటున్నారు. ఈ భవనాలు ప్రారంభోత్సవం కోసం గత 13 నెలల నుంచి వాయిదాలు పడుతూనే ఉన్నాయి కారణాలు ఏమిటో అంతుపట్టడం లేదు ఇప్పటికైనా రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధి కారులు స్పందించి భవనాలు ప్రారంభోత్సవం కోసం తగు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.